క్లుప్తంగా

సకల శుభాలు చేకూరాలి

• ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

గొర్లె కిరణ్‌కుమార్

రణస్థలం: ప్రజలకు సకల శుభాలు చేకూరాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఆకాంక్షించారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయలకు ప్రతీకైన మకర సంక్రాంతి సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతీ ఒక్కరి జీవితంలో భోగి భోగభాగ్యలను, సంక్రాంతి సిరిసంపదలను, కనుమ కమ్మని అనుభూతులను అందించాలని అకాంక్షించారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనలో గ్రామాలన్నీ పాడిపంటలతో కళకళలాడుతున్నాయన్నారు. పండుగను ప్రజలంతా సంతోషంగా గడపాలని కోరుకున్నారు. ఈ సంక్రాంతి రైతన్నలు, కార్మికులు, వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో సుఖసంతోషాలను తీసుకురావాలన్నారు.

రూ. 50 వేల వితరణ


వస్త్రదానం చేస్తున్న దృశ్యం

జి.సిగడాం: దవళపేట గ్రామంలోని పీవీఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేడాడ రామ్మోహన రావు (ఇంజినీరు), డాక్టర్ సుజాత ఆర్థిక సాయంతో స్థానిక శివాలయంలో పని చేస్తున్న వేదపండితుడు శ్రీధర్‌శర్మకు రూ. 50 వేలను వితరణగా ఆదివారం అందజేశారు. అలాగే పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో పేదలకు వస్త్రాదానం చేశారు. గ్రామాభివృద్ధి కోసం యువతీ, యువకులు కృషి చేయాలన్నారు. పేదలకు వస్త్రాదానం, గ్రంథాలయం, సరస్వతి విగ్రహం ఏర్పాటు చేసిన రామ్మోహరావును గ్రామస్తులు అభినందించారు.

ఘనంగా గోదాదేవి కల్యాణం


కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల: కేశవరావుపేట గ్రామంలో గోదాదేవి కల్యాణాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇక్కడ ఉన్న సీతారాముల వారి దేవస్థానంలో కల్యాణ మహోత్సవాలను స్థానిక సర్పంచ్ పైడి భాస్కరరావు దంపతుల సమక్షంలో జరిపించారు. సీతాసమేత రామలక్ష్మణ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేయగా.. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

విజయగణపతికి విశేష అలంకరణ


డ్యాన్స్‌లతో సందడి చేస్తున్న యువత

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాలకొండ రోడ్డులో విజయగణపతి ఆలయంలో భోగి పండుగ సందర్భంగా ఆదివారం స్వామివారికి ప్రత్యేక పూజలు ర్వహించారు. అర్చకులు పెంట శ్రీధర్‌శర్మ, సూర్యనగేష్ శర్మల ఆధ్వర్యంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు.

ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు


విజయగణపతి స్వామివారు

గార: మండలంలోని కె.మత్స్యలేశంలో ఆదివారం సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఉపాధి, చదువుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లిన యువత తిరిగి స్వగ్రామానికి రావడంతో ఎక్కడ చూసినా సందడే నెలకొంది. ముగ్గులు, డ్యాన్సులతో యువత హంగామా చేశారు. గ్రామ సర్పంచ్ బి.లలితా యర్రన్న ఆధ్వర్యంలో మహిళలు భోగిమంటలు వేసి సందడి చేశారు.


శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): కొత్త వంతెనపై మంచుతెరలు వెనక గంగిరెద్దులు

భోగ భాగ్యాల భోగి


నగరంలో భోగి మంటలు

భోగి పండగను ప్రజలు ఆనందోత్సాహాల నడుమ జరుపుకొన్నారు. ఆదివారం ఉదయాన్నే వీధి కూడలి వద్ద పెద్ద ఎత్తున చెక్కలు, దుంగలు పోగి చేసి మంటలు వేసి సందడి చేశారు. అనంతరం పవిత్రస్నానాలు ఆచరించి చిన్నారులకు భోగిపండ్లు పోశారు. ముత్తయిదువులకు తాంబూలాలు పంచారు.

– సాక్షి నెట్‌వర్క్


శ్రీకాకుళం కల్చరల్: చిన్నారులకు భోగిపండ్లు పోస్తున్న దృశ్యం


జి.సిగడాంలో భోగి మంట


శ్రీకాకుళం: స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో భోగి వేడుకలు


శ్రీకాకుళం కల్చరల్: ఏపీహెచ్‌బీ కాలనీలో భోగి మంటల వద్ద సందడి


శ్రీకాకుళం రూరల్: పెదపాడులోని క్యాంప్ కార్యాలయం వద్ద భోగి మంట వెలిగిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు


శ్రీకాకుళం కల్చరల్: హౌసింగ్ బోర్డుకాలనీలో భోగి మంటలు


శ్రీకాకుళం కల్చరల్: పద్మావతి నగర్‌కాలనీలో భోగి వేడుకలు


గార: కె.మత్స్యలేశంలో భోగి మంట వద్ద మహిళల సందడి


శ్రీకాకుళం కల్చరల్: పాత శ్రీకాకుళంలో భోగి మంటలు


ఎచ్చెర్ల లావేరు మండలం మురపాకలో భోగి మంట


రణస్థలం: పాతర్లపలిలో భోగి వేడుకలో ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్


ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేటలో భోగి మంట


ఎచ్చెర్ల క్యాంపస్: దేవీ ఆశ్రమంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు


ఎచ్చెర్ల క్యాంపస్: పిల్లలకు భోగి పండ్లు పోస్తున్న దేవీ ఆశ్రమం పీఠాధిపతి బాలభాస్కరశర్మ

దాతలు దిగి వచ్చిన వేళ!

శ్రీకాకుళం కల్చరల్: సంక్రాంతి సందర్భంగా పలువురు దాతలు ఔదార్యం చూపిస్తున్నారు. తమవంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు అండగా నిలుస్తున్నారు. నగదు, సరుకులు, వస్త్ర రూపంలో సాయం చేస్తూ సేవా నిరతిని చాటుకుంటున్నారు.


బొంతావారివీధిలో తువ్వాళ్లు, చీరలు పంపిణీ చేస్తున్న గీతామందిర నిర్వాహకులు


అనురాగ నిలయంలో వస్త్రాలు పంపిణీ చేస్తున్న కోటేశ్వరరావు దంపతులు

అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ


అక్షింతలు పంపిణీ చేస్తున్న కమిటీ సభ్యులు


ఎచ్చెర్ల క్యాంపస్: దోమాంలో అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్త బృందం

జి.సిగడాం: దవళపేట, విజయరాంపురం, జి.సిగడాం, వెంకయ్యపేట ఆనందపురం గ్రామాల్లో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను ఆదివారం ఇంటింటికీ పంపిణీ చేశారు. గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: అయోధ్య రాముని అక్షింతలను దోమాం, కుంచాలకూర్మయ్యపేట, అఖిఖాన్‌పేటల్లో పంపిణీ చేశారు. రామ భక్తులు ప్రత్యేక భజన కార్యక్రమం నిర్వహించి ఇంటింటికీ దేవుని చిత్రపటం, అక్షింతలు అందజేశారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వైభవంగా గోదా రంగనాథుల కల్యాణం


నారాయణ తిరుమలలో గోదారంగనాథుల కల్యాణం


కోదండరామాలయంలో గోదాదేవి కల్యాణం


తాళిబొట్టు చూపిస్తున్న అర్చకులు


దూదివారి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో..


పాతశ్రీకాకుళం కల్యాణ వేంకటేశ్వర ఆలయంలో..


పాండ్రంగివీధిలోని రామమందిరంలో..

శ్రీకాకుళం నగరంలోని పలు ఆలయాలలో ధనుర్మాస ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం గోదా రంగనాథుల కల్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. నెల రోజుల పాటు నిర్వహించిన తిరుప్పావై ప్రవచనాలు ముగిశాయి. రోజుకొక పాశుర పారాయణలతో ధనుర్మాస వ్రతాలను నిర్వహించిన భక్తులు గోదా రంగనాథుల విగ్రహాలను ఉంచి పూలతో అలంకరించి పూజలు చేసి కల్యాణ వేడుకలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

– శ్రీకాకుళం కల్చరల్


గుజరాతిపేట రాజరాజేశ్వరీ పీఠంలో అమ్మవారికి అభిషేకాలు


దూసిపేట వేంకటేశ్వరస్వామి దేవాలయంలో..

జన ఔషధి కేంద్రం ప్రారంభం


జన ఔషధి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి

శ్రీకాకుళం క్రైమ్: జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) ఆధ్వర్యంలో అరసవిల్లి మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి కేంద్రం (పీఎంబీకేజే)ను చైర్మన్ గొండు కృష్ణమూర్తి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో ప్రజలకు అతి తక్కువ ధరలకు జనరిక్ మందులను అందించాలనే ఉద్దేశంతో జన ఔషధి కేంద్రం ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శీలం సుబ్బారావు, డివిజనల్ కో–ఆపరేటివ్ అధికారి కె.దామోదరరావు, సంఘ సభ్యులు జల్లు బలరాం, బంటు దుర్గారావు, బిజినెస్ మేనేజర్ మార్పు జగ్గునాయుడు పాల్గొన్నారు.

దుస్తులు వితరణ


ఎచ్చెర్ల క్యాంపస్: దుస్తులు పంపిణీ చేస్తున్న ట్రస్టు ప్రతినిధులు


ఎచ్చెర్ల: అజ్జరాంలో దుస్తులు పంపిణీ చేస్తున్న దాతలు

ఎచ్చెర్ల క్యాంపస్: అల్లినగరం గ్రామంలోని వృద్ధులు, నిరుపేదలకు హెచ్‌ఎస్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుస్తులను ఆదివారం పంపిణీ చేశారు. ట్రస్ట్ ప్రతినిధి మాదుగుల రామారావు, హరి, శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ తుగిటి మణి, ఎంపీటీసీ సభ్యురాలు మాదుగుల స్వాతి, సత్యసాయి జిల్లా కన్వీనర్ గంగుల రమణబాబు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల: అజ్జరాం గ్రామంలో మాజీ సర్పంచ్ బోర శ్రీనివాసరావు సంక్రాంతి సందర్భంగా చుట్టుప్రక్కల గ్రామాలతో పాటు అజ్జరాం గ్రామస్తులకు దుస్తులు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈయన తండ్రి తవిటియ్య జ్ఞాపకార్థం ఏటా వస్త్రదానం చేయడం ఆనవాయితీ.

రణస్థలం: సంక్రాంతి పండుగ పురస్కరించుకుని జె.ఆర్.పురం వైఎస్సార్‌సీపీ నాయకుడు దన్నాన సీతారాం, బంటుపల్లిలో బీజేపీ విజయనగరం జిల్లా అధ్యక్షుడు ఎన్.ఈశ్వరరావులు పేద ప్రజలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.


రణస్థలం:జె.ఆర్.పురంలో వస్త్రాలు పంపిణీ చేస్తున్న సీతారాం


రణస్థలం: బంటుపల్లిలో నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

13 మద్యం బాటిళ్లు స్వాధీనం

ఎచ్చెర్ల క్యాంపస్: బుడగుట్లపాలెంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి నుంచి శనివారం రాత్రి ఎచ్చెర్ల ఎస్సై వి.సత్యనారాయణ ఆధ్వర్యంలోని పోలీసులు 13 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేశారు.

సమస్యలు పరిష్కరించాలి

శ్రీకాకుళం పాతబస్టాండ్: అంగన్‌వాడీల వేతనాలు పెంచాలని, ఎస్మాను ప్రయోగిస్తూ ఇచ్చిన జీవో -2 తక్షణమే రద్దు చేయాలని కోరుతూ ఆదివారం సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు నిరసన వ్యక్తం చేశారు. కలెక్టరేట్ వద్ద జ్యోతిబాపూలే పార్కు వద్ద ఈ కార్యక్రమం జరిగింది.

ఆదిత్యుని సన్నిధిలో ప్రముఖులు

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామిని ఆదివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. విశాఖ జిల్లా భీమిలి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విజయనగరం జిల్లా నెల్లిమర్ల వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఏపీ స్టేట్ క్రియేటివిటీ అండ్ కల్చరల్ కమిషన్ క్రియేటివ్ హెడ్, సినీ నటుడు ఎల్.జోగినాయుడు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం, రాజమహేంద్రవరం డిప్యూటీ జనరల్ మేనేజర్లు పంకజ్‌కుమార్, ప్రమోద్ కుమార్ మిశ్రా, జేఎన్‌టీయూ గురజాడ విజయనగరం యూనివర్సిటీ పాలక మండలి సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బుడుమూరు రాజేష్ స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వీరికి ఆలయ సాంప్రదాయం ప్రకారం ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ గౌరవ స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది బిఎస్.చక్రవర్తి, కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, ఆలయ పాలకమండలి సభ్యులు మండవిల్లి రవి, అర్చకులు ఇప్పిలి రంజిత్ శర్మ, ఇప్పిలి షన్ముఖ శర్మ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్‌కు జ్ఞాపిక అందజేస్తున్న శంకరశర్మ


ఎమ్మెల్యే అప్పలనాయుడుకు జ్ఞాపిక అందజేస్తున్న అర్చకులు


జోగినాయుడికి జ్ఞాపిక అందజేస్తున్న మండవిల్లి రవి, శంకరశర్మ